
## మంత్రి సీతక్క ప్రోగ్రాం సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ జనవరి 5 ప్రభాతవార్త** షాద్నగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ పనుల శంకు స్థాపన కోసం వచ్చిన పోరాటాల పులిబిడ్డ, ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవంగా కొలిచే రాష్ట్ర పంచాయి తీరాజ్,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రోగ్రాం విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చేగూరు మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## ఇది రైతు ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం

### రైతు భరోసా ఎకరానికి రూ.12వేలు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, పిఎసిఎస్ డైరెక్టర్ జితేందర్ రెడ్డి

**షాద్నగర్, ప్రభాతవార్త, జనవరి 5 :** తెలంగాన రాష్ట్రంలో ప్రజా పాలన రైతు పాలన కొనసాగుతుందని, రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి రూ.12 వేలు, భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12 వేలు ఆర్థిక సాయం, ఎన్నో రోజులుగా రేషన్కార్డుల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రజలకు నూతన రేషన్ కార్డులు జారీ చేయడం వంటి కార్యక్రమాలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో జనవరి 26 నుండి ప్రారంభించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసకుందని, ఇందుకు తెలంగాణ ప్రజల తరుపున ప్రభుత్వానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ జితేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



టోర్నమెంట్ను ప్రారంభిస్తున్న నందానం అశోక్ యాదవ్

## యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు

### బిఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్

### దూసకల్ గ్రామంలో డీపీఎల్ 10 క్రికెట్ టోర్నీ ప్రారంభం

**షాద్నగర్, ప్రభాతవార్త, జనవరి 5 :** యువత ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని, క్రీడలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని బీఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ అన్నారు. ఫరూఖ్నగర్ మండలం దూసకల్ గ్రామంలో నిర్వహిస్తున్న డీపీఎల్ 10వ క్రికెట్ టోర్నమెంట్కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే గెలుపు సాధ్యమవుతుందని తెలిపారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని, గెలిచిన వారు మరింతగా రాణించడానికి, ఓడిన వారు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. క్రీడలతో శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు క్రీడాకారులకు అండగా నిలవాలని, వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచి.. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందనలు తెలిపారు. నిర్వాహకులు ప్రకాష్ యాదవ్, మహేందర్ గౌడ్, ఖాజాపాషలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళీధర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శివకుమార్ యాదవ్, మహేష్ మాల, పేపర్ శివ, నందు గౌడ్, మాధవరెడ్డి, శ్రీధర్ గౌడ్, డీజే అంజి, హరికుమార్, శ్రీరామ్, మల్లేష్, ప్రేమ్, రమేష్, నాని, జగన్, రాఘవేందర్, గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిళ్ళ జగన్కు రాష్ట్రస్థాయి అవార్డు



షీల్డును అందుకుంటున్న నాగిళ్ళ జగన్

**ఆమనగల్లు, జనవరి05, ప్రభాతవార్త:** బీసీ కులాల ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు నాగిళ్ళ జగన్కు పండుగ సాయన్న పురస్కార అవార్డు వరించింది. ఆదివారం హైదరబాద్లోని బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఓబిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ రామచంద్రన్ చేతుల మీదుగా పురస్కార అవార్డును . ఈసంధర్భంగా జగన్ను శాలువాతో సత్కరించి మెమెంటో, పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా అవార్డు గ్రహీత నాగిళ్ళ జగన్ మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం యువతను చైతన్యవంతం చేసేందుకు నిరంతరం పోరాడుతామని చెప్పారు. పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని భవిష్యత్తులో మరిన్ని సమాజశ్రేయస్సు కార్యక్రమాలు కొనసాగిస్తానని జగన్ అన్నారు. కాగా నాగిళ్ళ జగన్కు పండుగ సాయన్న పురస్కార అవార్డు వరించడంతో పలు ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. బ్రహ్మయ్య శ్రీనివాస్ బ్రహ్మయ్య చంద్రశేఖర్ లక్ష్మీ మ్రపతి సంపత్ నరసింహారావు చైతన్య పాల్గొన్నారు.

## యథేచ్ఛగా చెట్లు నరికివేత

### స్పందించని అటవీ శాఖ అధికారులు



అనుమతులు లేకుండా ప్రవేట్ విద్యుత్ కాంట్రాక్టర్ నరికి వేసిన చెట్లు



**ఇబ్రహీంపట్నం, జనవరి 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొక్కలు నాటుతుంటే వాటిని సంరక్షించాల్సిన అటవీశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యపు నీడలో వ్యవహరిస్తున్నారు. కాగా ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం ప్రైవేటు కాంట్రాక్టర్ విచక్షణరహితంగా 15 సంవత్సరాలుగా పెరుగుతున్న టేకు చెట్లను ఆదివారం నరికి వేశారు. ఈ విషయంపై ఆమనగల్ డివిజన్ ఇబ్రహీంపట్నం రేంజ్ అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించిన స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 15 ఏళ్లుగా ఎంతో ఆహ్లాదాన్నిచ్చిన పచ్చని చెట్లు లేక ప్రస్తుతం ఈ రోడ్డు బోసిపోయి కనిపిస్తోంది. చెట్లు తొలగించాలంటే అటవీ శాఖ అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలనీ కనీసం విద్యుత్ శాఖకు తెలియదా అంటూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం రేంజ్ అటవీ శాఖ అధికారులపై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్న పై స్థాయి అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అడవిలో చెట్లు నరికి సొమ్ము చేసుకునే అక్రమార్కులకు ఇబ్రహీంపట్నం రేంజ్ అటవీశాఖ అధికారులు అండగా ఉంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో చెట్లు నరికివేత పై అమన్గల్ డివిజన్ అటవీ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డికి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించారు.

## హిందూ, ముస్లింల స్మశానవాటికల అభివృద్ధికి నిధులు

**ఘట్కేసర్, జనవరి 5, ప్రభాతవార్త:** ముస్లింల గ్రేవీయార్డ్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. ఘట్కేసర్ మున్సిపల్ కొండాపూర్ సమీపంలోని ప్రభుత్వభూమిలో నిర్మిస్తున్న హిందువుల స్మశాన వాటిక, ముస్లింల ఖబ్రస్థాన్లను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఖబ్రస్థాన్లో మట్టిపోయించేందుకు అదనంగా నిధులు కేటాయించాలని మైనారిటీ నాయకులు చైర్పర్సన్కు వినతిపత్రం అందజేశారు. స్మశానవాటికలను అభివృద్ధి పరిచి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కౌన్సిలర్ చందుపట్ల వెంకట్రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎంఎ.ఫారూఖ్, మాజీ అధ్యక్షులు కుతుబుద్దీన్, నాయకులు అబ్దుల్అజీజ్, నజీర్, నబీ, ఎంఎ.ఖలీల్అక్రమ్, అస్లాం, షకీల్, గఫార్ ఉన్నారు.

# పట్టణాలతో పోటీపడుతున్న పల్లెటూళ్లు!

### లాలి పాటలు.. జోలపాటల జాడేలేదు
### నీతి కథల ఊసేలేదు భజన కీర్తనల హోరేలేదు



పట్టణాన్ని తలపిస్తున్న మండల కేంద్రం

**నవాబుపేట జనవరి 4,ప్రభాతవార్త :** రోజు రోజుకు గ్రామీణ వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి దాదాపుగా పట్టణాలతో పోటిపడుతున్న వైనం కనిపిస్తోంది. గోదూళి వేళాయే గుల్లన్ని కనులాయే అంటూ ఓ సినిగేయ రచయిత సంభోధించినట్లుగా గ్రామాల్లో మేతకు వెళ్లిన గోవులు, పక్షులు పొద్దుగూకే సమయానికి వాటి స్థావరానికి వచ్చేప్పుడు వచ్చే దూళీని వివరించే కవి రచనలో బంధించిన పల్లెల ఇతిహాసం గ్రామీణ వాతావరణం ప్రస్తుతం కనిపించడంలేదు. అలమందలు కనుమరుగై పశుసంపద తరిగిపోతోంది. స్వచ్ఛమైన పాలు, పెరుగు జాడలే కుండా పోయింది. రచ్చబండలపై వయోజనులందరు కొలువుదీరి ఊరంతటి ముచ్చట్లను వల్లిపోసుకునే దృశ్యాలు ఎక్కడా లేవు. అంతర్జాలంలో మంత్రముగ్దులై సెల్ఫోన్కు బానిసై తనలోకంలో వివహరించడం గ్రామాల్లో కూడా నిత్యకృత్యంగామారింది. పల్లె పట్టణాలతో పోటికీ సై అంటున్నాయి. ఏకంగా కట్టుబొట్టులో కూడా మార్పులువచ్చేసాయి. వేషభాషలను చూసి పల్లెటూరి మనుషులని ఇట్టే గుర్తుపట్టే విధానంఇపుడు లేనేలేదు. గ్రామాలు అనగానే గుర్తుకు వచ్చేవి. పాడి పంటలు, మర్యాదపూర్వకంగా వరుసలతో కూడిన పలకరింపులు, కలుపుగోలుతో మసులుకునే వాతావారణం వెరసి గ్రామీణ ప్రాంతంగా గుర్తించేవారు. నేడు అందుకు భిన్నమైన వాతావారణం కనిపిస్తోంది. చిన్నపాటి పట్టణాలను తలపించే విధంగా పల్లెల రూపురేకలు మారిపోయాయి. సీసీ రూఫ్లతో రెండు, మూడు అంతస్తుల ఇళ్ళు దర్శనమిస్తున్నాయి.ఎద్దుల బండి స్థానంలో ట్రాక్టర్లు చేరాయి. గుంతల మయం వీధి రోడ్లు సీసీ రోడ్లుగా మారాయి, నేరుగా ఇంటిలోనే మంచినీటి సరఫరా జరుగుతోంది. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం జరిగింది. చెత్తబండిలో చెత్తను వేయండంతో పరిసరాలు కూడా పరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. ఆహారపు అలవాట్లు కూడా దాదాపుగా మారుతున్నాయి. చైనీస్ వంటకాలు గ్రామాలను చేరాయి. విచ్చలవిడిగా ఫాస్ట్ఫుడ్ సెంటర్లు వచ్చేసాయి. గ్రామాలల్లో చీకటిపడిదంటే కొనసాగే భజన పాటల స్థానంలో నేడు టీవిల మోతలు వినిపిస్తున్నాయి. పెళ్లిళ్లకు వేసే పందిళ్ల స్థానంలో ఇపుడు పల్లెటూళ్లకు కన్వెన్షన్ సెంటర్లు వచ్చిచేరాయి. ప్రతి తల్లీ పిల్లలను నిద్రపుచ్చడానికీ లాలి పాట, జోల పాటలను పాడుతుంటే ప్రక్క ఇంటివారు వినితరించేవారు. పిల్లలు నిద్రపోయేవారు. లాలి, జోల పాటలు దాదాపుగా అంతరించియాయి. ఆదునిక సమాజంలో పల్లెటూళ్లు ఇపుడు పట్టణాలకు ధీటుగా అభివృద్ధికి నమూనాలుగా మారుతున్నాయి.ఇందులో ప్రజలప్రమేయం కూడా ఉందని చెప్పకతప్పదు.

# హెడ్మాస్టర్పై దాడిచేసిన దుండగులను శిక్షించాలి

### కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బోడ సామెల్



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బోడ సామెల్.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త :** హెడ్మాస్టర్పై దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బోడ సామెల్ అన్నారు. ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాటం(కెవిపిఎస్) రంగారెడ్డి జిల్లా కమిటీ ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర రాజధానికి 30కిలోమీటర్ల దూరంలో ఉన్న తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భక్తి ముసుగులో బడి పంతులుపై డిసెంబర్ 23న అమానుషమైన ధౌర్జన్యం జరిగిందన్నారు. సభ్యసమాజం తలదించుకునేలా విహెచ్పి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాఠశాల హెడ్మాస్టర్తో అదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కాళ్ల మొక్కించడం సిగ్గుచేటన్నారు. ఈ ధౌర్జన్యం ఎందుకు జరిగింది, ఎవరూ దాడి చేశారు... దాడి వెనుక పాత్రదారులు ఎవరూ సూత్రదారులు ఎవరూ అనే దానిమీద పరిశీలించడానికి కెవిపిఎస్ నిజనిర్ధారణ బృందం పాఠశాలకు వెళ్లి వివరాలు సేకరించామన్నారు. తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 430 మంది నిరుపేద విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. డిసెంబర్ 21న 8వ తరగతి ఎ, బి సెక్షన్లు కలిపి మొత్తం 124 మంది విద్యార్థులున్నారని, ఆ రోజు సాయంత్రం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు విద్యార్థులను పాఠశాల ఆవరణలో కూర్చోబెట్టి టేబుల్స్(ఎక్కాలు) అడుగుతున్నాడు, చెప్పిన విద్యార్థులను కూర్చోమని, చెప్పని వాళ్లను నిల్చోమని చెప్పాడని, అ తరగతిలో అయ్యప్ప స్వామి మాల ధరించిన బి. అరుణ్ అనే విద్యార్థి ఎక్కాలకు బదులు ఇవ్వకపోడంతో ప్రధానోపాధ్యాయుడు వెనుక నుండి వచ్చి నేలపై కూర్చున్న ఆ పిల్లవాడిని సార్ వంగి చేతితో లేపుతున్న క్రమంలో తన మోకాలు విద్యార్థి వీపుకు తగిలిందన్నారు. దీందో ఆ విద్యార్థి మధ్యాహ్నం భోజనం సమయంలో బిక్షకు వెళ్లి అక్కడ అయ్యప్ప స్వాముల సన్నిధిలో మా హెడ్మాస్టర్ కన్నె స్వామిగా ఉన్న నన్ను కాలుతో తన్నాడని చెప్పాడు. దీనిని ఆసరా చేసుకున్న అయ్యప్ప స్వాములు భక్తుల ముసుగులో ఉన్న విహెచ్పి, బజరంగ్దళ్ సంబంధిత సంఘాల కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా మేసేజ్లు ఫార్వాడ్ చేశారని, హిందూ ధర్మాన్ని హెడ్మాస్టర్ కించపరుస్తూ కన్నె స్వామిని కాలుతో తన్నాడని అనే నేపంతో డిసెంబర్ 23న ఉదయం 9:30 గంటలకే సుమారు 30 మంది అయ్యప్ప స్వామి మాలాదాలు, మరో 20 మంది సివిల్ డ్రెస్లో వేసుకున్న బజరంగ్దళ్, విహెచ్పి కార్యకర్తలు పాఠశాల లోపలికి చొచ్చుకుని వచ్చి హెడ్మాస్టర్ రాములు ఎక్కడున్నాడని పాఠశాల ఉపాధ్యాయులను బెదిరిస్తూ, దురుసుగా పరుషపదజాలంతో మాట్లాడారని తెలిపారు. సారు ఇంకా రాలేదు, వస్తారని బదులు ఇవ్వడంతో తక్షణమే పిలిపియ్యండి లేదా ఇక్కడికి రాకపోతే మీ అందరికీ దేహశుద్ది చేస్తామంటూ మొత్తం పాఠశాల స్టాఫ్ను భయాందోళనలకు గురి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకురాలు సుమలత, విజయమ్మ, ఉమా, సీఐటీయూ నాయకులు రవికుమార్, బాల్రాజ్, శేఖర్, కాంగ్రెస్ నాయకులు బాకీ జాన్, ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు గణేష్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా నాయకులు తరంగ్, కెవిపిఎస్ ఇబ్రహీంపట్నం మండల కార్యర్శి అనంద్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, రాష్ట్ర నాయకులు బాల్రాజ్ ప్రసాద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



అప్పాయిపల్లి నుంచి ఆశమ్మకుంట తండా బీటీ రోడ్డు పనులను ప్రారంబిస్తున్న నాయకులు

## తండావాసులకు తీరనున్న సమస్య

**కొడంగల్,జనవరి 5ప్రభాతవార్త** మండల పరిధిలోని అప్పాయిపల్లి నుంచి ఆశమ్మకుంట తండాకు బీటీ రోడ్డు నిర్మాణంతో తండావాసుల రోడ్డు సమస్య తీరనుంది.అప్పాయిపల్లి నుంచి ఆశమ్మకుంట తండాకు రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకపోడంతో తండావాసులు నానా ఇబ్బందులు పడుతుండేవారు. వర్షాకాలంలో రాకపోకల ఇబ్బందులుగా మారి తీవ్ర అవస్దలు పడుతుండేవారు.రోడ్డు నిర్మాణం చేపట్టాలని తండావాసులు ఎంతో కాలంగా అధికారులు,ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళినా ఫలితం లేకపోయింది. అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్రెడ్డి ప్రత్యేక దృష్టితో కొడంగల్ నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు, తండాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తుండడంతో నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ పట్టుకుంది,.ఈ క్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అప్పాయిపల్లి-ఆశమ్మకుంట తండాకు బీటీ రోడ్డు మంజూరీ చేయించారని యువజన కాంగ్రెస్ నాయకులు బాల్రాజ్ తెలిపారు.ఈ మేరకు ఆదివారం బీటీ రోడ్డు పనులకు గ్రామస్థులతో కలిసి ప్రారంబించారు.కాగా తమ తండాకు బీటీ రోడ్డు పనుల ప్రారంభం కావడంతో తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఐఐటి,జెఇఇ,నీట్ కోసం ఉచితంగా ఆన్లైన్ కోచింగ్

**శామీర్పేట, జనవరి 5, ప్రభాతవార్త**

జఠాధార ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ పదవతరగతి విద్యార్థులకు సూపర్ వంద స్కాలర్షిప్స్ అందిస్తున్నట్లు, స్క్రీనింగ్ టెస్ట్లో ఎంపికైన వారికి ఉచితంగ వంద మంది విద్యార్థులకు ఐఐటి, జెఇఇ, నీట్లో ఆన్లైన్ కోచింగ్ ఉచితంగ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 16న ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందని దానిలో అర్హత పొందిన వారికి ఏప్రిల్ 13న లిఖిత పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఎంపికైన వంద మంది విద్యార్థులకు ఆన్లైన్లో ఉచితంగ ఐఐటి,జెఇఇ,నీట్లలో కోచింగ్ ఇవ్వటంతో పాటు ఇంటర్ పూర్తి అయ్యే వరకు ప్రతి నెల 500రూపాయలు కూడ అందించటం జరుగుతుందన్నారు. అయితే ఉచిత కోచింగ్ పొందటానికి 100స్కాలర్షిప్ప పొందటానికి 200రూపాయలు చెల్లించి ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కేవలం 100రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. జెఇటిసిఎస్.ఇన్ వెబ్సైట్ను సందర్శించి ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లేదా వాట్సాప్లో 7337285228నెంబరుకు జెఇటి సాట్ పంపవచ్చన్నారు. 10వ తరగతి విద్యార్థులందరు ఆసక్తి ఉన్న వారు ఈ నెల 31వ తేదీలోపు ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కరించడానికి కృషి

### మాజీ ఎంపిటిసి ఎస్.అశోక్రెడ్డి

**శామీర్పేట, జనవరి 5, ప్రభాతవార్త**

మజీద్పూర్ గ్రామంలోని ప్రజయ్హోమ్స్లో గత కొన్ని రోజుల నుంచి త్రాగునీటి సమస్య తీవ్రంగ ఉందని, ఆ సమస్యను తీర్చటానికి అవసరమైతే స్వంత డబ్బులు పెట్టి పరిష్కరిస్తానని మజీద్పూర్ గ్రామ మాజీ ఎంపిటిసి సరసం అశోక్రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం శామీర్పేట మండలంలోని మజీద్పూర్లోని ప్రజయ్హోమ్స్లో త్రాగునీటి సమస్య ఉందని పలువురు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుపటంతో మాజీ ఎంపిటిసి ఎస్.అశోక్రెడ్డి సందర్శించి పరిశీలించారు. దీనికి గత కొన్ని రోజుల నుంచి మంచినీటి సమస్య ఉందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిందని ఆయన అన్నారు. దీంతో మాజీ ఎంపిటిసి అశోక్రెడ్డి పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్తో పాటు మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, నాయకులు వీరయ్యగౌడ్ పలువురు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ మాజీ ఎంపిటిసి అశోక్రెడ్డి మాట్లాడుతూ ప్రజయ్హోమ్స్లో త్రాగునీటి సమస్యను తీర్చటానికి కృషి చేస్తానన్నారు. కాలనీ ప్రజల ఆ సమస్యను తీర్చటానికి పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ పలు సూచనలు చేశారని, సలహాలు ఇవ్వటం జరిగిందని అన్నారు. ముందుగా నా స్వంత డబ్బులతో మంచినీటి సమస్యను తీర్చటానికి ఎలక్ట్రిక్ బోర్ మోటర్ను తన స్వంత డబ్బులతో కొనుగోలు చేసి త్రాగునీటి సమస్యను తీర్చటానికి కృషి చేస్తానని అశోక్రెడ్డి తెలిపారు. సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కరించటానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, నాయకులు వీరయ్యగౌడ్, పలువురు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడాల్సిందే

### షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్నగర్, ప్రభాతవార్త, జనవరి 5 :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంవిధాన చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారత రాజ్యాంగంలో కీలకమైన మార్పులు చేర్పులు చేస్తూ మైనార్టీలకు వ్యతిరేఖంగా వ్యవహరించబోతుందని, దీనికి వ్యతిరేఖంగా ప్రతి ముస్లీం మైనార్టీ ప్రజలు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని రంగారెడ్డి జిల్లా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్లో ఆదివారం సాయంత్రం నిర్వహించే సంవిధాన్ జిందాబాద్ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్, రాజ్య సభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ ఘరి రానున్న నేపథ్యంలో నియోజకవర్గం నుండి స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నలుమూలల నుండి పెద్దఎత్తున మైనార్టీలు సభకు తరలివెళ్లారు. సభకు వెళ్లే ప్రత్యేక వాహనాలకు కాంగ్రెస్ పార్టీ ఊపి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ర్యాలీని ప్రారంభించారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న చిరువ్యాపారుల సంఘం ప్రతినిధులు

## షాపింగ్ కాంప్లెక్స్తో చిరువ్యాపారులను ఆదుకోండి

**ఆమనగల్లు, జనవరి 5, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ప్రహారి చుట్టూ షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణం చేపట్టాలని చిరువ్యాపారుల సంఘం ప్రతినిధులు స్థానిక శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు గుర్రం కేశవులు అధ్యక్షతన సంఘం ప్రతినిధులు, చిరువ్యాపారులు హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో కసిరెడ్డిని కలుసుకుని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్గౌడ్, సీనియర్ నాయకులు భట్టు కిషన్రెడ్డి, సంజీవయాదవ్, యాచారం వెంకటేశ్వర్లు సమక్షంలో ఎమ్మ్యేకు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి విస్తరణలో ఉపాధి అందిస్తున్న అడ్డాలు పోగొట్టుకోవడం జరిగిందని, దశాబ్దకాలంగా అద్దె దుకాణాలలో కాలం వెళ్ళదీస్తున్నా కష్టంమొత్తం కిరాయిలకే సరిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణాలకు ఎవ్వరూ చొరవ చూపకపోవడంతో చిరువ్యాపారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆమనగల్లు మండల పరిషత్ షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణానికి చొరవ చూపాలని వారు కోరారు. ఈమేరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గాజుల శ్రీను, ఉపాధ్యక్షులు రూపం వెంకట్రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాస్యం నరేందర్, చెరుకుయాదగిరి, రజాక్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

## బిసిలకు రాజ్యాధికారం కోసం సమిష్టిగా కృషి చేయాలి

### -బీసీ బాలుర గురుకులం సందర్శన




శివారెడ్డిగూడ సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

**ఘట్కేసర్, జనవరి 5, ప్రభాతవార్త:** గత 5 దశాబ్దాలుగా బీసీలకు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా అన్యాయం జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుజ్జ రమేష్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఘట్కేసర్ మండల అధ్యక్షులు మెదబోయిన వెంకటేశ్ అధ్యక్షతన సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మేడ్చల్ ఇంచార్జ్ గుజ్జ రమేశ్ విచ్చేసి మాట్లాడుతూ బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసి రాబోయే తరాలకు న్యాయం జరిగేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు. అగ్రవర్ణాల నేతలు బీసీల ఓటుబ్యాంకును వినియోగించుకొని పాలన చేస్తూ రాజ్యాధికారం విషయంలో వెనుకబడిన కులాలను విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. అనంతరం ఘణాపూర్ రోడ్డులోని జ్యోతిరావుపూలే బాలుర గురుకుల వసతిగృహాన్ని నాయకులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని పిల్లలకు భోజనం, వసతిపై వార్డెన్ను అడిగి తెలుసుకున్నారు. ఈసమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు నర్రి శ్రీశైలం, కంది సత్యనారాయణ, మడ్డి రవి, యంజాల భాస్కర్గౌడ్, ప్రధానకార్యదర్శి వరికుప్పల లింగస్వామి, ప్రచార కార్యదర్శి కురుపాల విజయ్కుమార్, కార్యదర్శులు బొంత వెంకటేశ్, డెరంగుల బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలి

**షాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు రాహుల్ గుప్త అన్నారు. ఆదివారం పట్టణంలోని సామ సరస్వాతి గార్డెన్ లో జరిగిన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన ఆర్యవైశ్యులకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా పూర్ణచందర్ గుప్తా, రాకేష్ గుప్తా, నవీన్ గుప్తా, జిల్లా మహాసభ ఉపాధ్యక్షులుగా రమేష్ గుప్తా, నర్సింలుగుప్తా, వెంకటరమణగుప్తలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సాయిరాంగుప్తా, కృష్ణగుప్తా, బసవరాజు గుప్తా, కిషోర్ గుప్తా, వెంకటేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, మదన్ గుప్తా, రామ్మోహన్ గుప్తా, రాఘవేందర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.





మన్నె సుబ్రహ్మణ్యంకు నివాళులర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి

## మన్నె సుబ్రహ్మణ్యం సిఎం రేవంత్‌రెడ్డి ఘననివాళులు

**కుషాయిగూడ, జనవరి 5 ప్రభాతవార్త :** ఇటీవల మృతిచెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకుడు మన్నె సుబ్రహ్మణ్యంకు సీఎం రేవంత్ రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి నివాళులర్పించారు. మన్నె సుబ్రహ్మణ్యం పెద్ద కర్మ ఆదివారం చర్లపల్లిలోని శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో జరిగింది. పెద్దకర్మకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి హాజరై మన్నె సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మన్నె సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను కలిశారు. కార్యక్రమం ప్రారంభం నుంచి చివరివరకు సిఎం రేవంత్‌రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మాజీ ఏమ్మెల్యే సుదీర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మేడ్చెల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కందికంటి అశోక్‌గౌడ్, చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, సీతారామ్‌రెడ్డి, టిజికెమూర్తి, పావని రెడ్డి, ఆకారపు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మురళీధర్‌రావు

**ఎల్.బి.నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం సమావేశం నాగోల్ దేవకి కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎస్పీ కొండూరి మురళీధర్‌రావు హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధి గురించి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజమల్లారెడ్డి, జాయింట్ సెక్రెటరీ అనంతయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి.ప్రభాకర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ కే.ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి ఎం.నవీన్‌గౌడ్, ఎంకే.అబ్దుల్‌ఆలీ, బి.ప్రేమ్‌సింగ్, కే.ఆనంద్‌రెడ్డి, ప్రభులింగం, కృష్ణగౌడ్, ఈశ్వర్, మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, విట్టల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలి



స్పోర్ట్స్ జోన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, అరుణాసురేందర్

**ఎల్.బి.నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ రాక్‌టౌన్‌కాలనీలో నూతన స్పోర్ట్స్ జోన్‌ను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులు క్రీడాస్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాక్‌టౌన్‌కాలనీ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి, సెక్రటరీ జైపాల్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మణిపాల్‌రెడ్డి, ట్రెజరర్ నాగరాజు, మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి, లక్ష్మణ్, రాంరెడ్డి, మాధవరెడ్డి, కొండల్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నవీన్, రవీందర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, నాయ కులు సిద్దాల ఐలయ్య, సంజీవరెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



కార్పొరేటర్ పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. భరత్‌నగర్ ఫేస్ 1 కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆదివారం కార్పొరేటర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి కాలనీలోని వివిధ సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. సీసీ రోడ్డు, కమ్యూనిటీహాల్, వీధిదీపాల సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌కు విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ వెంటనే కాలనీలో వున్నటువంటి సమస్యలపైన సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామచందర్, సెక్రెటరీ వెంకటేష్, మల్లేష్, పాల్గొన్నారు.

## స్కూల్ అటెండర్ కుటుంబానికి పూర్వ విద్యార్థులు చేయూత

**ఉప్పల్, జనవరి 5 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా తాత్కాలిక అటెండర్‌గా విధులు నిర్వహించి అనారోగ్యంతో మృతి చెందిన రాములు కుటుంబానికి ఉప్పల్ జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు చేయూత అందించారు. స్కూల్‌కు చెందిన 1993-94 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అర్థిక సహాయం అందజేశారు. మానవతా దృక్పదంతో స్పందించి రాములు కుటుంబానికి రూ.26 వేల అర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తలసానికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్‌ఎస్ నేతలు

**అడ్డగుట్ట,జనవరి 5 ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆదివారం బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్,కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు తలసానికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు ఆకుల హరిక్రిష్ణ, పనస సంతోష్, దేవులపల్లి శ్రీను,బి.నారాయణ, ఎస్.రాము, ఎం.షర్వీన్, పి.కిరణ్, కుమార్ ముదిరాజ్,పెంట శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బిఆర్‌ఎస్ నేతలు

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

**సైదాబాద్, జనవరి 5ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణ అన్నారు. చంపాపేటలోని సామ సరస్వతి గార్డెన్స్‌లో ఆదివారం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరయ్యారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణ నూతన అధ్యక్షుడు గందె సురేష్, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్‌కుమార్, కోశాధికారి బద్రినాథ్ గుప్తా, మహిళా సంఘం అధ్యక్షులు దుద్దిళ్ల రమాదేవి, ప్రధాన కార్యదర్శి కొండూరు రాధిక, కోశాధికారి విజయలక్ష్మి, ఆర్యవైశ్య సేవాదళ్ అధ్యక్షుడు బచ్చు మహేష్ గుప్తా, రాజకీయ కమిటీ చైర్మన్ గడ్డం నందకిషోర్, విద్యా కమిటీ చైర్మన్ నాగబండి నగేష్ గుప్తాలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఆర్యవైశ్యులు కేవలం సమాజిక సేవా కార్యక్రమాలకే పరిమితం కాకుండా రాజకీయంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా తాజా మాజీ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేషం గుప్తా, తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యనిర్వాహక కార్యదర్శి రేణిగుంట్ల గణేష్ గుప్తా, కోశాధికారి కొండ్లె మల్లిఖార్జున్, రాజకీయ కమిటీ చైర్మన్ చింతల రవికుమార్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి ఊరె లక్ష్మణ్ గుప్తా, ఆగిరి వెంకటేష్, అర్థం లక్ష్మయ్య, మొగుళ్లపల్లి ఉపేందర్, పసునూరి శ్రీనివాసులు, నూతన కార్యవర్గంలోని బికుమాండ్ల చంద్రశేఖర్, చీకటిమల్ల లోకేష్, గుండా విజయ రాములు, బాదం చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్‌తో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణ



కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

**ఉప్పల్, జనవరి 5 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మిమల నీలం శిష్య బృందంచే కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాట్య అంజలి సమర్పించారు. ఈ సందర్భంగా మూషిక వాహన, వినాయక కౌతం, బాల కనకమయ,ఒకపరికొకపరి,లలిత నీరాజనం, జనుతశబ్దం, లక్ష్మిఅష్టకం, భోశంభో, జతి స్వరం, నాగస్తుతి, రామాయణ శబ్దం అంశాలను కళాకారులు శాన్వి, దీత్య, లౌక్య, జాగృతి,వినీసా, సాహిత్య, లిఖిత, ఐపితా, సోహాన్, తనిషి, శ్లోక ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువు ప్రసన్నరాణి, సభట్ లఖాని, డా.,రజని మల్లాది, నిహారికరెడ్డి పాల్గొని కళాకారులను అభినందించారు.

## ఘనంగా హోమియోపతి వైద్య కళాశాల వార్షికోత్సవం

**రామంతాపూర్, జనవరి 5 ప్రభాతవార్త :** జయసూర్య పొట్టి శ్రీరాములు హోమియోపతి వైద్య కళాశాల 57వ వార్షికోత్సవం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హోమియోపతి కళాశాల అడిషనల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ డా.లింగరాజు, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎన్.రాజకుమారి,అయూష్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ చిట్టెం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హోమియోపతి వైద్య సేవలు రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్నామని తెలిపారు. కళాశాల స్థాపించిన తర్వాత ఎంతో మంది వైద్య విద్యార్థులను తయారు చేశామని తెలిపారు. విద్యార్థులకు అని రకాల సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. హోమియో వైద్యానికి దేశవ్యాప్తంగా గుర్తింపు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా హోమియోపతి కళాశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీనివాస్‌రెడ్డి, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డా.కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పార్థసారధి పలువురు ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

**మలక్‌పేట, జనవరి 5, ప్రభాతవార్త:** ముసారాంబాగ్‌లోని శ్రీఅండళ్ నిలయంలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లక్ష్మీదేవి, రూపా దేవిలు పేర్కొన్నారు.ఆదివారం ఏత్తకలంగల్ మాతృశ్రీ రిందా దేవి తిరునక్షత్రం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రాత్రి 7:30 గంటలకు రిందా శరణ్య నాట్యమండలి యశోద వారి బృందం నాట్య ప్రదర్శన నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలు డిసెంబరు 16వ తేదీన ప్రారంభం అయ్యాయని, జనవరి 13వ తేదీ వరకు కొనసాగుతాయని వివరించారు. ప్రతిరోజు సాయంత్రం శ్రీమాన్ ఉభయ వేదాంతి చింపాపట్టణం జగన్మోహనచార్య స్వామి వారి చే ప్రవచన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 8వ తేదీ బుధవారం అండాళ్ నిలయంలో దీపోత్సవం, స్వామి, అమ్మవార్లకు కర్పూర నీరాజనం, మంగళ శాసనం, 10వ తేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, 11వ తేదీ శనివారం అండాళ్ తల్లికి నీరాటోత్సవం, అనంతరం 108 గంగాలములతో అక్కార వడిశల్ విశేష ప్రసాద నివేదన వితరణ కార్యక్రమం, 13వ తేదీ సోమవారం భోగి పండుగ, గోదా కళ్యాణం, సాయంత్రం తిరుప్పావై ఫల శృతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



ప్రజాభవన్‌లో తెలంగాణ ఎనర్జి అకౌంట్స్ సర్వీస్ అసోసియేషన్ డైరీని విడుదల చేస్తున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క. చిత్రంలో తులసినాగరాణి, పి.శ్రీనివాస్, సిహెచ్.చంద్రుడు తదితరులు ఉన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్‌రెడ్డి

### 'యువతకు యంగ్ ఇండియా కే బోల్'

## యువకులకు గొప్ప అవకాశం: శివచరణ్‌రెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** నేటి యువత వారి గొంతుకను వినిపించడానికి యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5 కార్యక్రమం గొప్ప అవకాశమని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం కర్మన్‌ఘాట్ రింగ్‌రోడ్డులోని మంద మల్లమ్మ చౌరస్తా సమీపంలోనున్న డిసిసి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకల్ల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన ఆయన యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5 కార్యక్రమ ఇంఛార్జి నీతూ రామచంద్రన్, యూత్ కాం గ్రెస్ నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం సందర్భంగా నిర్వహించే పోటీల గెలుపొందిన వారికి యూత్ కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్‌గా అవకాశం కల్పించబడుడుతుందని తెలిపారు. సీ చ్, డిబేట్, రీల్ చేయడం వంటి మూడు కేటగిరీలో పోటీలు ఉంటాయనీ గెలుపొందిన వారికి నగదు బహుమతులు ఉంటాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే యువత విల్ ఐవైసి యాప్, వైఐకెబి వెబ్ సైట్ ద్వారా లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన వివరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవికాంత్‌గౌడ్, గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి లక్ష్మీకాంత్‌రెడ్డి, నాగార్జున, ఉపాధ్యక్షులు సాయినికేష్‌గౌడ్, చిగిరింత దయాసాగర్‌రెడ్డిలతో పాటు అనుకిరణ్‌రెడ్డి, సామ వరుణ్‌రెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, సామిడి చరణ్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 19న పండుగ సాయన్న విగ్రహావిష్కరణ: ఎడ్ల మల్లేష్‌ముదిరాజ్

**సరూర్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** స్వాతంత్రోద్యమ కాలంలోనే నిజాం రాజ్యంలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, అధికారుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి వారికి సింహస్వప్నంగా మారిన పండుగ సాయన్న విగ్రహాన్ని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఈ నెల 19న ఆవిష్కరణ జరుగుతుందని విగ్రహ దాతల్లో ఒకరైన కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. విగ్రహ నిర్మాణం పూర్తయిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో పాటు చింతల రాఘవేందర్ విగ్రహం కోసం విరాళం ఇచ్చారని తెలిపారు. ఈ నెల 19న సాయన్న విగ్రహ ప్రతిష్టాపనను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

### కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల

## సమస్యల పరిష్కారానికి పోరాడదాం

### సిఐటియు రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహ

**ముషీరాబాద్, జనవరి 5,ప్రభాతవార్త:** ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఐక్యంగా పోరాడుదామని సీఐటియూ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటియూసీ కార్యాలయంలో ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఎం యూనియన్ 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్‌ఖన్నా, నాయకులు సారంగుల బాలసుబ్రహ్మణ్యం, గంగారబోయిన జ్యోతి, కవిత, నరసింహ, సుమన్, ఉప్పలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎం.నర్సింహ తదితరులు

# అందరి సహకారంతో డివిజన్ల అభివృద్ధి: మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** అందరి సహకారంతో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని డివిజన్లను అభివృద్ధి చేశామని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. ఆదివారం కార్పొరేషన్‌లోని 19వ డివిజన్ మల్లికార్జున కాలనీ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఆమెను కాలనీవాసులు సనా మ్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల్లో 19వ డివిజన్‌లో రూ.4 నుండి 5 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ప్రణాళికాబద్ధంగా డివిజన్లను అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలంచారి, మాజీ సర్పంచ్ శ్రీశైలంచారి, సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు. 18, 25 డివిజన్లలో అభివృద్ధి పనులు ప్రారంభం కాగా 18వ డివిజన్‌లోని మెగా డ్రీమ్ సిటిలో మంచి నీటి పైప్‌లైన్ పనులను, 25వ డివిజన్ ఆర్‌వీఆర్ కాలనీలో సిసి రోడ్డు నిరా మ్మణపు పనులను మేయర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాలో్ల కార్పొరేటర్లు బండారి మనోహర్, ముత్యాల లలిత కృష్ణ, 20వ డివిజన్ కార్పొరేటర్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, నాయకులు దిండు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులకు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న డిప్యూటీ కమిషనర్ సుభాష్

## శ్రీలత శోభన్‌రెడ్డిని కలిసిన సుభాష్

**తార్నాక, జనవరి 5 ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డిలను ఆదివారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరం కేలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బిఎల్‌ఆర్

**నాచారం, జనవరి 5 ప్రభాతవార్త :** మల్లాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మల్లాపూర్ రెడ్డిభవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పాల్గొని కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు కాసం రాజారెడ్డి, ప్రధానకార్యదర్శి దోమ శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దీ.దయాకర్ రెడ్డి, కోశాధికారి బి ముత్యంరెడ్డి, రాజిరెడ్డి సలహాదారులు మల్లారెడ్డి,కృష్ణా రెడ్డి, నర్సి రెడ్డి, రంగారెడ్డి, ధర్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏ పద్మా రెడ్డి, హెచ్ ప్రభాకర్‌రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి రజనీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నాచారంలో ముగ్గుల పోటీలు

**నాచారం, జనవరి 5 ప్రభాతవార్త :** నాచారం రాఘవేంద్ర నగర్‌లోగల పోచమ్మగుడి ఆవరణలో ఆదివారం మున్నూరు కాపు సంఘం నాచారం డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయి జన్‌శేకర్ విచ్చేసి వారు వేసిన ముగ్గులను చూసి మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్న, సంఘం నాయకులు రాజబాబు తోట, ప్రభావతి, శ్రీనివాస్, దోర్నాల లీలావతి, పప్పుల రవీందర్, సాయిరాం, టీఆర్‌ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, దాసరి కర్ణ, రామచందర్, లడ్డు, శివ, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీతప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, జనవరి 5 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో రూ.63లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ఆదివారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో రోడ్డు నిర్మాణంలో అధికారులు నాణ్యత పాటించాలని సూచించారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. నాసిరకంగా పనులు చేసే కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఇ వినీల్‌గౌడ్, ఎఇ వినీత్‌రావు, బిఆర్‌ఎస్‌నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కె.జగన్, రామాంజనేయులు, శ్యామ్, నాగరాజు, కాలనీనేతలు కొండయ్య, శ్రీహరిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, మనోహర్‌రావు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్మశానవాటిక ఏర్పాటుకు కృషి చేయాలి



సమావేశమైన పద్మశాలి సంఘం నేతలు

**ఉప్పల్, జనవరి 5 ప్రభాతవార్త :** ఉప్పల్ బీరప్పగడ్డ శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆదివారం ఉప్పల్ కల్యాణపురి కమ్యూనిటిహాల్‌లో జరిగింది. ఈఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పద్మశాలి సంఘం నూతన కమిటి, యువజన, మహిళా కమిటిని ఎన్నుకున్నారు. ఉప్పల్‌లో పద్మశాలి కులస్థులకు ప్రత్యేక స్మశానవాటిక ఏర్పాటు చేయాలని, స్మశానవాటిక సాధనకు కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు. ఫిబ్రవరి 1న మార్కండేయ జయంతిని భారీ ఎత్తున నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. పద్మశాలి కులస్థులకు రాజకీయంగా, అర్థికంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు సామల నాగరాజు, జి.సత్యతనారాయణ, రాచకొండ శివకుమార్, సామల బాలకృష్ణ, టి.లక్ష్మినారాయణ, కె.మల్లేష్, ఎ.మధు, జి.నాగరాజు, సామల కృష్ణ, రాజేందర్, రవీందర్, చంద్రిక, రేణుక తదితరులు పాల్గొన్నారు.

### కర్మన్‌ఘాట్ లింగ్ రోడ్డులో 416 కోట్లతో

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరు: కార్పొరేటర్ బాలమణి



మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న బాలమణి

**సరూర్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని కర్మన్‌ఘాట్ రింగ్ రోడ్డులోనున్న టికెఆర్ కమాన్ నుండి జిల్లెలగూడ గాయత్రీ నగర్ చౌరస్తా మీదుగా కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ సమీపంలోని మంద మల్లమ్మ చౌరస్తా వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మంజూరైందని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్ బైగళ్ళ బాలమణి తెలిపారు. రూ.416 కోట్లతో చేపట్టనున్న ఈ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం జిఓ 627ను విడుదల చేసిందని ఆమె వెల్లడించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం సిక్స్ లైన్ బై డైరెక్షన్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిరా మ్మణానికి ప్రభుత్వం జిఓ జారి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ బాలమణి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ ముదిరాజ్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌కు ఘన సన్మానం

**కడ్తాల్, జనవరి 5, ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం టాకురా జుగూడ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ముదిరాజ్ ను హైదరాబాద్‌లో మార్కెట్ చైర్మన్ ఇంటి వద్ద ఘనంగా సన్మానించారు. అదే విదంగా నూతన ఏడాది శుభాకంక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బీమా నాయక్, జగన్ నాయక్, బాలు నాయక్, బీమ్లా, లాలూ, బలరాం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టడం గర్వకారణం

### టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

**కడ్తాల్, జనవరి 5, ప్రభాత వార్త :**



మాట్లాడుతున్న శ్రీనివాస్ గౌడ్

కల్వకుర్తి ముద్దు బిడ్డ ఉత్తమ పార్లమెంటురియన్ స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును నాలుగు జిల్లాల ను పూర్తిస్థాయిలో సస్యశ్యామలను చేసి వ్యవసాయ రంగంలో మరియు త్రాగునీరు సమస్యను తీర్చే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ప్రాజెక్టు మన ప్రాంతానికి చెందిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధకుడు ప్రజాస్వామ్య వాదిగా, లౌకిక వాదిగా, ప్రజల మనిషి గా, పిలువబడే కాంగ్రెస్ నాయకుడు జైపాల్ రెడ్డిని వచ్చేతరం గుర్తించే విధంగా జైపాల్ రెడ్డి గారి పేరు పెట్టడం తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ ఏకగ్రీవ తీర్మానం చేయడం సంతోషించదగ్గ విష యం ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి మరియు మంత్రులకు మరియు లీలితి లకు కాంగ్రెస్ పార్టీ తరఫున, కల్వకుర్తి ప్రజానీకం తరుపున, జైపాల్ రెడ్డి గారి అభిమానుల తరు పున శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని కాపాడాలి

### -శ్రీఉత్తరాధి మఠం పీఠాధిపతులు శ్రీసత్యాత్మ తీర్ధ స్వామిజీ

**కొడంగల్, జనవరి 5ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని కాపాడుతు భక్తి భావాని న్ కలిగి ఉండాలని శ్రీమాన్ మాధ్వాచార్య మూల మహా సంస్దానం శ్రీఉత్తరాది మఠం పీఠాధిపతులు శ్రీశ్రీ1008 శ్రీసత్యాత్మ తీర్ధ స్వామిజీ(బెంగుళూర్) అన్నారు. ఆదివారం కొడంగల్ మండల పరిధిలోని టేకుల్‌కోడ్ గ్రామంలో లక్ష్మణ్‌రావ్ నిర్వహించిన రాందేవా పూజా కార్యక్రమానికి స్వామిజీ హజరై మాట్లాడారు. ఈ సందర్బంగా భక్తులకు ప్రవచనాలు అందించారు. అధాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సనాతన ధర్మం ఎంతో విశిష్టమైన దని, ప్రతి ఒక్కరు భక్తి భావంతో భగవంతుడిని ఆరాధించడం అలవర్చుకోవాలన్నారు. భగవంతుడిని ఆరాధించేందుకు పతి నిత్యం కొంత సమయం కేటాయించాలన్నారు. రాందేవా పూజా కార్యక్రమంలో 50 మంది పండితులు, పురోహితులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కొడంగల్ కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, దౌల్తాబాద్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు వెంకట్రావ్, డిడిఎన్‌ఎస్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీ, శ్రీధర్‌రావు, చంద్రశేఖర్, మల్కయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల అభ్యున్నతికి యంఆర్‌పిఎస్ కృషి

### జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్



**పెద్దేముల్, జనవరి 5, ప్రభాతవార్త:** సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం యంఆర్‌పిఎస్ అని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. ఈ సందర్బంగా మల్లికార్జున్, నూతన యంఆర్‌పిఎస్ అధ్యక్షుడు ఉమాశంకర్ మాట్లాడుతూ వచ్చె నెల ఫిబ్రవరి 7న లక్ష డప్పులు, వెయ్యి గొంతులు ప్రధర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో యంఆర్‌పిఎస్ ఇంచార్జ్ స్వామిదాసు అధ్వర్యంలో మండల యంఆర్‌పిఎస్ నూతన కమిటిని ఎన్ను కున్నారు. మండల అధ్యక్షులుగా ఉమాశంకర్, ఉపాధ్యాక్షులుగా గుడిసె గోపాల్, ప్రదానకార్యదర్శిగా రవిందర్, కార్యదర్శులుగా డబ్బుల నర్సిములు, మామిడి అశోక్, అధికారి ప్రతినిధిగా నాగారం జగదీష్, సలహదారులుగా పిల్లి రాములు, కార్యవర్గసభ్యులుగా పిరంగోల్ల రాజు, కవిరాజు, ప్రేమ్‌కుమార్, రత్నం, రాకేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హరిసూధన్, ప్రవీన్, అనిల్, రత్నప్ప, విష్ణు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**కేశంపేట జనవరి 5 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని హనుమాన్ దేవాలయం ఆవరణలో ఆదివారం గురు స్వామి జాంగిర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పడిపూజ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఎక్కడ చూసిన అయ్యప్ప నామస్మరణతో మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు వచ్చిన భక్తులకు గ్రామానికి చెందిన గోగు సుగుణమ్మ జగత్ రెడ్డి దంపతులు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గురు స్వామి ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడులు కట్టే కార్యక్రమాన్ని నిర్వహించి స్వాములు శబరిమలైకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### కీలక మైలురాయి సాధించిన సీఆర్‌ఐ పంప్స్

సుస్థిర మరియు పునరుత్పాదక ఇంధన పరిష్కారాలపై ఉన్న నిబద్ధతలో కీలకమైలురాయిని సాధించామని సీఆర్ పంప్స్ సగర్వంగా ప్రకటించింది. మగేల్ త్యాలా సౌర్ కృషి పంప్ పథకం కింద 7754 కోట్ల విలువైన 25,000 సోలార్ పంపిగ్ సిస్టమ్స్ సరఫరా చేసేందుకు ముంబయికి చెందిన మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌లో సిఆర్ఐ పంప్స్ అధికారికంగా ఎంప్యానెల్ అయింది.



## వికలాంగులకు బస్సు పాసులు అందజేసిన వీరాచారి

**శంషాబాద్. జనవరి 5, ప్రభాతవార్త** వికలాంగుల సంక్షేమానికి తాను కృషి చేస్తాను అని మాజీ వార్డ్ సభ్యులు కే. వీర చారి అన్నారు ఆదివారం నాడు శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో ఉన్న 25 మంది వికలాంగులకు తన సొంత ఖర్చుతో ఉచిత డిస్ట్రిక్ బస్ పాసులను హైదరాబాద్ ఆర్టీసీ డిపో 2 అధికారులు నాయిని అంజయ్య అద్వర్యం లో పంపిణి చేయడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎల్లప్పుడూ వికలాంగులకు అందుబాటులో ఉంటానని అన్నారు. వారికి ఏ ఆపద వచ్చిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ. అండగా ఉంటానని స్పష్టం చేసారు. గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు తాను ముందుంటానని తెలిపారు సుల్తాన్‌పల్లి గ్రామ పంచాయతీ మాజీ సభ్యులు కె. వీరాచారి, పి. భీష్మ గౌడ్, బి. నరేష్, బి. రాజు, బి. శేఖర్, డి. కుమార్ కృష్ణ దివ్యగులు రమేష్ , లలిత, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన అనూషకు సన్మానం

**తలకొండపల్లి, జనవరి 5, ప్రభాతవార్త**



తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన అనూష కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సందర్భంగా సన్మానించారు ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో కానిస్టేబుల్ ఫిజికల్ ట్రైనింగ్ పొంది నా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సంగనామని అనూష తండ్రి జంగయ్య కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సందర్భంగా ఈరోజు తలకొండపల్లి జెడ్పిటిసి మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెం కటేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అనూష అనే అమ్మాయికి వెంకటేష్ భార్య మంజుల తో కలిసి సన్మానించడం జరిగింది. ప్రస్తుతం అనూష అనే అమ్మాయి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నారు అనూష అనే అమ్మాయి

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహకారం



**తలకొండపల్లి, జనవరి 5, ప్రభాతవార్త** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సురమోని అలివేలు గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు నాలుగువేల రూపాయల ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు సహకారం అందిస్తామని తెలిపారు. రైతు బీమా పథకం ద్వారా సహకారం కుటుంబానికి అందించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవంచ నరసింహారెడ్డి, తుమ్మ నరసింహ, ఇటముని మల్లేష్, బోళ్ళ యాదగిరి, సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పోతుగంటి గణేష్, గిరిధర్ రెడ్డి, కుమ్మరి యాదగిరి, మల్లేష్, పురుషోత్తం, సురేష్, రాములు, రామస్వామి, శశి, భాస్కర్, శ్రీశైలం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

### వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి కిషన్

**ఇబ్రహీంపట్నం, జనవరి 5, ప్రభాతవార్త :** మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయం ముందు యూనియన్ కార్యదర్శి డి కిషన్ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డి కిషన్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని లేకపోతే జనవరి 6న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు ధర్నా చేస్తామన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ సిఐటియు కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ, మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు పెద్దగారి లక్ష్మయ్య, కార్యదర్శి బండారి యాదయ్య, కప్పాటి రాజు, యాచారం సురేష్, ఏట్టి రవీందర్, మున్సిపల్ కార్మికులు యాదయ్య, ఎల్క యాదగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానించిన రెడ్డి సేవా సమితి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 05) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను రెడ్డి సేవాసమితి సభ్యులు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే శంకర్‌తో పాటు మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్‌లను రెడ్డి సేవా సమితి రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు మదన్‌మోహన్ రెడ్డి, గుర్రం రవీందర్ రెడ్డిలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయానికి అంతరాలయ రథం బహుకరణ

### మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో పూజలు



నూతన రథానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 05)** : జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అంతరాలయానికి సంబంధించిన రథాన్ని షాద్‌నగర్ పట్టణానికి చెందిన భక్తుడు ఆకుల వెంకటేష్ గుప్తా, అరుణ దంపతులు అందజేశారు. ఆలయానికి విలువైన అంతరాలయ రథంతో పాటు ద్వారాలు సొంతంగా సమకూర్చారు. వెంకటేష్ గుప్తా, అరుణ దంపతుల కుమారుడు కీర్తిశేషులు రాఘవేందర్ గుప్తా స్మారకార్థం వీటిని సమకూర్చినట్లు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తెలిపారు. ఆలయానికి వీటిని బహుకరించడం పట్ల వెంకటేష్ గుప్తా కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. భగవంతుడి సేవకు మించిన ఆత్మ సంతృప్తి మరేది ఉండదని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని గంగావతిలో రథాన్ని, ద్వారాలను టేకుతో ప్రత్యేకంగా తయారు చేయించినట్లు తెలిపారు. వీటితో కళ్యాణ సమయంలో మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరుతుందని భక్తులు పలబట్ల బాలరాజు, కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్, సాయిశ్వర్ రెడ్డి, భూపాల్ తెలిపారు.

## గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు

**చిక్కడపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:** గ్రంథాలయలను పాఠకులకు మరింత చేరువ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నగర కేంద్ర గ్రంథాలయం పరిధిలోని సికింద్రాబాద్ గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆ శాఖ లైబ్రేరియన్ అయోధ్య చైర్మన్‌కు ఘన స్వాగతం పలికి సత్కరించారు. గ్రంథాలయాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడా నికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.





సిజీఆర్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న లీలా లక్ష్మారెడ్డి, కుటుంబ సభ్యులు

## సిజిఆర్ ఆత్మీయ కుటుంబ సమ్మేళనం

**కడ్తాల్, జనవరి 5, ప్రభాతవార్త :** కౌన్సిలర్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని "హరిత పరివారం ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమాన్ని కడ్తాల్ మండలం హనుమాస్పల్లి గ్రామంలోని ఎర్త్ సెంటర్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహించిన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ తదుపరి కార్యక్రమాలకు ప్రణాళికను సిద్ధం చేసుకుంటూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ కుటుంబ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ పరిచయ కార్యక్రమం చేసుకొని సతీ సమేతంగా ఆనందోత్సవాలను జరుపుకున్నారు. ముగ్గుల పోటీలు, బతుకమ్మ సంబరాలు, పిల్లలు పతంగులు ఎగురవేసి గేంతులు వేశారు. అనంతరం భోగి మంటలు వేసి పండుగ వాతావరణంలో తమ ఆనందం వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పురుషోత్తం రెడ్డి , కె. లక్ష్మా రెడ్డి, కె. లీల లక్ష్మారెడ్డి, దిలీప్ రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, శివప్రసాద్ రావు, తులసి రావు, ఇంద్రసేనారెడ్డి, వెంకట్ రెడ్డి, అన్నమయ్య, రాజేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, స్టాఫ్ సభ్యులు ఉమా మహేశ్వర్ రెడ్డి, అన్నమయ్య, అనుదీప్, కోటి, నగేష్, లక్ష్మీ ప్రసన్న, హరిత మరియు అంధరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచకుంటే సమ్మె ఉధృతం



పురపాలక సంఘం కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న కార్మికులు

**ఆమనగల్లు, జనవరి05, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపు, న్యాయమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చకుంటే సమ్మెబాట పట్టనున్నట్లు ఆమనగల్లు మున్సిపాలిటీ కార్మికుల సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామి ఇచ్చిన విషయాన్ని అధికారంలోకి రాగానే విస్మరించిందని వారు ఆరోపించారు. 48 గంటల దీక్ష నిరసన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రెండవరోజు దీక్ష కొనసాగించారు. రెండవరోజు దీక్షకు సీపీఎం పార్టీ ఏరియా కన్వీనర్ పిప్పళ్ళ శివశంకర్, సీఐటీయూ ఏరియా కన్వీనర్ జిల్లెల పెంటయ్యలు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఈనెల 6న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నట్లు శివశంకర్, పెంటయ్య తెలిపారు. దీక్షలో కార్మికులు ఒగ్గురవి, చిట్టిబాబు, సుధాకర్, చిన్న పట్టాభీ, నరసింహ్మా, హంసమ్మ, కె. యాదమ్మ, జయమ్మ, లక్ష్మమ్మ, సుగుణమ్మ, జే, బాలమణి, యాదమ్మ, విజయ్ తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి సేవలకు గుర్తింపు

**ఆమనగల్లు, జనవరి05, ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్ర మాజీ మంత్రి, దివంగత కాంగ్రేస్ పార్టీ నాయకుడు సూదిని జైపాల్‌రెడ్డి పేరు పెట్టడం హార్షనీయమని కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మారుమూల గ్రామంలో పుట్టి ఉత్తమ పార్లమెంటీరియన్‌గా ఎదిగిన జైపాల్‌రెడ్డి పాలమూరు జిల్లా అభివృద్ధితోపాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీలకంగా వ్యవహరించారని ఆయన కొనియాడారు. రాష్ట్ర కేబినేట్ తీసుకున్న నిర్ణయాన్ని అన్ని వర్గాల ప్రజలు హర్షిస్తున్నారని శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కాంగ్రేస్‌పార్టీ జిల్లా నాయకులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మాతో కలిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... శాసనసభ్యుడు, పార్లమెంట్ సభ్యుడిగా జైపాల్‌రెడ్డి అందించిన సేవలు భావి తరాలకు ఆదర్శమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న ప్రజాపాలన చూసి ఓర్వలేకను బీఆర్‌ఎస్ పార్టీ నేతలు రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు.

## సినిమా అంటేనే ఒక మాయాలోకం

**రవీంద్రభారతి, జనవరి 5 ప్రభాతవార్త :**

సినిమా అంటేనే ఒక మాయ. ఈ మాయాప్రపంచంలో ఎవరు తప్పు, రైటు అన్నది తెలియదు.... ప్రతీవాళ్లూ రైటే.... ప్రతీవాళ్లూ తప్పే.. మన చుట్టూ ఉండే ప్రదేశాలు, పరిస్థితులు, సామాజిక స్ఫూర్తి, రుగ్మతల నుండి కథలు వస్తూ ఉంటాయని ప్రముఖ చలనచిత్ర దర్శకుడు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. కొన్ని ఊహాతీయమైతే మరికొన్ని యదార్థం ఉంటాయి... ప్రతీఒక్కరి వారివారి ఆలోచనలు వాటి స్థాయినిబట్టి ఉంటాయి. కథ నేర్పిస్తే రాదు శాస్త్రీయంగా, మదిలోంచి పుట్టుకురావాలి. ఎప్పటికప్పుడు అంతర్మథనం చేసుకుంటూ మారుతున్న కాలానికి పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా మంచిని చెప్పాల్సిన రీతిలో ఉండాలి. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలుగు టెలివిజన్ రచయితల సంఘం, భారత్ కల్చరల్ అకాడమీ, ఓంసాయి తేజ ఆర్ట్స్ సంయుక్త నిర్వహణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శని ఆదివారాలు రెండురోజులపాటు జరుగుతున్న సినీ, టీవి దర్శకులు, రచయితల శిక్షణా శిబిరం ఆదివారం నాగబాల సురేష్‌కుమార్ నిర్వహణలో ముగింపు సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తమ్మారెడ్డి భరద్వాజ ప్రముఖ దర్శకుడు వి.ఎన్. ఆదిత్య, దర్శకుడు వీరశంక్, రాజ్ కందుకూరి, సత్యనారాయణ, లక్ష్మణ్, నాగబాల సురేష్‌కుమార్ తదితరులు శిక్షణా శిబిరంలో పాల్గొన్న ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చారు.



జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గందె సురేష్‌ను సన్మానించిన చేవెళ్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది వెంకటేశంగుప్తా

## చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రాఘవేందర్ గుప్తాను నియమించాలి

**చేవెళ్ళ, జనవరి 5, ప్రభాతవార్త** చేవెళ్ల అర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఉడుత రాఘవేందర్‌గుప్తాను నియమించాలని చేవెళ్ల మండల అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది వెంకటేశంగుప్తా కొరారు. నూతనంగా జిల్లా అర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగి ఎనికైన గందె సురేష్‌ను, జిల్లా కార్యవర్గ సభ్యులను ఆదివారం చేవెళ్ల మండల అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది వెంకటేశంగుప్తా శాలువాతో ఘనంగా సన్మానించారు. చేవెళ్ల మండల అర్య వైశ్య సంఘం అధ్యక్షుడుగా ఉడుత రాఘవేందర్ గుప్తాను ఎన్నుకోవాలని చేవెళ్ల మండల అర్యవైశ్య సంఘం సభ్యులు జిల్లా అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గందె సురేష్‌ను కోరారు. ఉడుత రాఘవేందర్‌గుప్తా యువకుడు సంఘంలో చురుకుగా పాల్గోంటారని, ఎకగ్రీవంగా చేవెళ్ల మండల అర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా ఉడుత రాఘవేందర్ గుప్తాను ప్రకటిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల ఆర్య వైశ్య సంఘం నాయకులు రెడ్డిశెట్టి మదుసూదన్‌గుప్తా, రెడ్డిశెట్టి శ్రీను, రెడ్డిశెట్టి సాయి, మండమోళ్ళ ప్రభు, సత్యనారాయణ, భద్రసేనా తదితరులు పాల్గోన్నారు.

### ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా వీరబొమ్మ రాంమ్మోహన్‌గుప్త

**ఆమనగల్లు, జనవరి05, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా రెండవసారి వీరబొమ్మ రాంమ్మోహన్‌గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఆదివారం ఆయన జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించిన రాంమ్మోహన్‌గుప్తను ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన రాంమ్మోహన్‌గుప్త ఆర్యవైశ్య సంఘంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగానే కాకుండా ఆమనగల్లు శ్రీకన్యకపరమేశ్వరి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఆయన విశేష సేవలందిస్తున్నారు. అంతేకాకుండా ఆర్యవైశ్యుల ఐక్యత కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు ఆమనగల్లు పట్టణంలోని గాంధీచౌక్‌లో గాంధీ విగ్రహానికి లక్షలు వెచ్చించి నిర్మించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికకావడం పట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేసింది.

## ఘనంగా ముగ్గుల పోటీలు..

**పేట్‌బషీరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎమ్ ఎన్ రెడ్డి కాలనీ ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీలోని దాదాపు 300 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేసి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతుల కోసం పోటీపడ్డారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా శ్రీ నాయకి మోడల్ హై స్కూల్ నుండి ముగ్గురు ఉపాధ్యాయులు, 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రరెడ్డి తనయుడు భరత సింహారెడ్డి విచ్చేసి విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్ రెడ్డి కాలనీ ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ గౌడ్ పాల్గొన్నారు.



చేవెళ్ల మండలం ఉరెళ్ల గ్రామంలో హనుమాన్‌దేవాలయంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహపడి పూజలో పాల్గోన్న చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్యను సన్మానించిన చేవెళ్ల మండల పరిషత్ వైఎస్ ఎంపిపి కర్నం శివప్రసాద్, పూజలో పాల్గోన్న సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి తదితరులు

(చేవెళ్ళ - ప్రభాతవార్త)

